# చరిత్రలో స్వర్ణయుగ రాజ్యం - గుప్తులు

మౌర్య సామ్రాజ్య పతనానంతరం దాని శిథిలాలపై ఎన్నో చిన్న, పెద్ద రాజ్యాలు ఆవిర్భవించాయి. మగధ మహాసామ్రాజ్యంపై మౌర్యుల స్థాయిలో ఏకమొత్తంగా ఎవరూ పట్టు సాధించలేకపోయారు. మౌర్యుల ఆఖరి రాజైన బృహద్రధుడిని వధించి పుష్యమిత్ర శుంగుడు శుంగ వంశాన్ని స్థాపించాడు. కేవలం మౌర్య సామ్రాజ్య తూర్పుభాగంపై మాత్రమే శుంగవంశం అజమాయిషీ చెలాయించగలిగింది. చివరి శుంగరాజైన దేవాభూతిని అతని మంత్రి వాసుదేవ కణ్వుడు క్రీ.పూ. 75లో వధించి కణ్వ సామ్రాజ్యాన్ని నెలకొల్పాడు. ఇదే సమయంలో కళింగ(ఒరిస్సా)ను కేంద్రంగా చేసుకొని చేదివంశం పాలన ప్రారంభమైంది. ఈ వంశంలో మూడోరాజైన ఖారవేలుడు అత్యంత ప్రసిద్ధుడు. భువనేశ్వర్‌కు సమీపంలోని ఉదయగిరి కొండ గుహల్లోని హాథిగుంఫా శాసనం ఖారవేలుడి గొప్పతనాన్ని, విజయాలను చెబుతోంది. జైన మతాభిమాని అయిన ఖారవేలుడు కుమారగిరిపైన జైనపరిషత్‌ను ఏర్పాటు చేశాడు. ఖారవేలుడి అనంతరం చేది వంశ చరిత్ర సమాప్తమైంది. మరోవంక బాక్ట్రియా నుంచి వచ్చి భారత వాయవ్య ప్రాంతాల్లో సామ్రాజ్య స్థాపన చేసినవారు ఇండో గ్రీకులు. వీరిలో అత్యంత ప్రసిద్ధుడు మినాండర్. ఈయననే బౌద్ధ గ్రంథాల్లో 'మిళిందుడు' అని వ్యవహరించారు. పాళిభాషలోని 'మిళిందపన్హ' (మినాండర్ ప్రశ్నలకు- బౌద్ధ గురువు నాగసేనుడి జవాబులు ఉన్న గ్రంథం) ఈయన గురించి వివరిస్తోంది. క్రీ.పూ. 50లో శకుల చేతిలో ఓడిపోవడంతో ఇండోగ్రీకుల కథ ముగిసింది. శకులలో మొదటి రాజు మావుస్. తక్షశిల రాజధానిగా ఈయన పాలన సాగించాడు. ఇతనికి 'రాజాధి రాజు' అనే బిరుదు ఉంది. శకుల అనంతరం పార్థియన్లు (పహ్లవులు) పాలించారు. ఈ మధ్యకాలంలో అత్యంత కీలకమైన ఘట్టం కుషాణుల పాలన. వీరిలో అగ్రగణ్యుడు కనిష్కుడు. క్రీ.శ.78న సింహాసనాన్ని అధిష్టించి 'శఖ' యుగాన్ని ఆరంభించాడు. పురుషపురం రాజధానిగా కనిష్కుడి పాలన సాగింది. అశ్వఘోషుడి ప్రోత్సాహంతో బౌద్ధమతాన్ని స్వీకరించి 'నాలుగో బౌద్ధ సంగీతి'ని నిర్వహించాడు. ఇందులోనే బౌద్ధమతం హీనయాన, మహాయాన అనే రెండు శాఖలుగా చీలిపోయింది. కార్ధమాక రాజులు కుషాణుల సమకాలికులు. వీరిలో అగ్రగణ్యుడు చస్తమనుడి మనుమడైన రుద్రదాముడు. గిర్నార్ శాసనంలో రుద్రదాముడి గురించి వర్ణించారు. సౌరాష్ట్రలో మౌర్యులు నిర్మించిన సుదర్శన తటాకాన్ని బాగుచేయించిన రాజు ఇతడు. మూడో రుద్రసింహుడిని క్రీ.శ. 388లో గుప్తరాజైన రెండో చంద్రగుప్తుడు వధించడంతో కార్ధమాక వంశం కథ ముగిసింది.

## గుప్త యుగం

గుప్తుల గురించి మనకు తెలియచెబుతున్న చారిత్రక ఆధారాలకు కొదవ లేదు. గ్రంథ, పురావస్తు ఆధారాలు గుప్తుల గురించి చెప్పుకోదగిన సమాచారాన్నే అందిస్తున్నాయి. ధర్మశాస్త్రాలు, స్మృతుల ఆధారంగా గుప్తుల కాలంనాటి న్యాయవ్యవస్థ తీరుతెన్నులను -కాళిదాసు, విశాఖదత్తుడు, విజ్ఞేశ్వరుడు, కమందకుడు వంటివారు రచించిన గ్రంథాల ఆధారంగా అప్పటి సామాజిక వ్యవస్థలోని సంక్లిష్టతలను తెలుసుకోవచ్చు. ఇక గుప్తుల నాణేలు, వారు వేసిన శాసనాలు చరిత్రకారులకు అమితంగా ఉపయోగపడుతున్నాయి. మరీ ముఖ్యంగా రెండో చంద్రగుప్తుడు విక్రమాదిత్యుడు వేయించిన మెహ్రౌళీ స్తంభ శాసనం, హరిసేనుడు రచించిన 'అలహాబాద్ ప్రశస్థి' గుప్తుల గురించి విపులంగా తెలియజేస్తున్నాయి.

గుప్తులు ఏ ప్రాంతానికి చెందినవారన్న అంశంపై ఏకాభిప్రాయం లేకున్నా-బెంగాల్‌లో కుషాణుల సామంతులుగా వీరి రాజకీయ చరిత్ర ప్రారంభమైందని తెలుస్తోంది. గుప్తుల చరిత్రలో శ్రీగుప్తుడిని తొలి పాలకుడిగా పరిగణిస్తారు. ఆయన అనంతరం 'రాజాధిరాజ' బిరుదుతో ఘటోత్కచ గుప్తుడు పాలించాడు. గుప్తుల పాలన ప్రత్యేకతను సంతరించుకొని, స్వతంత్ర రాజవంశంగా అధికారంలోకి రావడం మాత్రం క్రీ.శ. 320లో మొదటి చంద్రగుప్తుడితోనే ప్రారంభమైంది. మగధ రాజ్యంలో అత్యంత బలమైన లిచ్ఛవీల రాజకుమార్తె కుమారదేవిని వివాహం చేసుకోవడంతో పాటలీపుత్రం గుప్తుల ఏలుబడిలోకి వెళ్లింది. జ్యేష్ఠ వారసత్వానికి వ్యతిరేకంగా మొదటి చంద్రగుప్తుడు సముద్రగుప్తుడిని చక్రవర్తిగా నియమించాడు. దండయాత్రల ద్వారా సముద్రగుప్తుడు గుప్త సామ్రాజ్యాన్ని దేశం నలుమూలలా విస్తరింపచేశాడు. ఆర్యావర్త దండయాత్ర ద్వారా మధ్య భారతదేశాన్ని, దక్షిణాన 12 మంది రాజులను జయించడం ద్వారా దక్షిణాదిని సముద్రగుప్తుడు తన అజమాయిషీలోకి తెచ్చుకున్నాడని అందుబాటులోని ఆధారాలు తెలుపుతున్నాయి. ఈయన తదనంతరం పాలన పగ్గాల చేపట్టిన రెండో చంద్రగుప్తుడు శకులపై చిరస్మరణీయ విజయాన్ని సాధించి 'శకారి' అన్న బిరుదును పొందాడు. రెండో చంద్రగుప్తుడి కొలువులో 'నవరత్నాలు'గా పేరుగాంచిన మేధావులు కొలువు దీరినట్లు తెలుస్తోంది. రెండో చంద్రగుప్తుడి అనంతరం కుమారగుప్తుడి హయాంలో గుప్తుల ప్రాభవం కొడిగట్టడం ప్రారంభమై, స్కంధగుప్తుడితో పతాన వస్థకు చేరింది. తెల్లహూణుల దండయాత్రలు గుప్తుల సామ్రాజ్యానికి తూట్లు పొడిచాయి.

## పాలన-సమాజం

రాజ్యానికి రాజు సర్వాధికారి. దైనందిన పాలనలో ఆయనకు తోడ్పడేందుకు మంత్రి పరిషత్తు ఉండేది. పాలన సౌలభ్యం కోసం రాజ్యాన్ని భుక్తులుగా, విషయాలుగా, మండలాలుగా విభజించారు. గ్రామం

vyoma.net

చివరి పాలన విభాగం. భూమిశిస్తు రాజ్యానికి ప్రధానాదాయం. పండిన పంటలో సాధారణంగా 1/6 వంతును శిస్తుగా వసూలు చేసేవారు. సైనిక, గూఢచార వ్యవస్థలు అత్యంత పటిష్ఠంగా ఉండేవి.

గుప్తుల కాలంనాటికి సమాజంలో వర్ణవ్యవస్థ బలంగా వేళ్లూను కొంది. మనుధర్మ శాస్త్రం ఆధారంగా న్యాయవ్యవస్థ కొనసాగింది. కింది కులాలలో పలు ఉపకులాలు పుట్టుకొచ్చాయి. విజ్ఞాన, గణిత, ఖగోళ, జోతిష శాస్త్రాలకు గుప్తులు పెద్దపీట వేశారు. దశాంశ పద్ధతి వినియోగంలో ఉండేది. నలంద విశ్వవిద్యాలయం ప్రధానకేంద్రంగా ఉండేది. హుయాన్‌త్సాంగ్, ఇత్సింగ్ వంటి వారు సైతం ఇక్కడ కొంత కాలం పాటు ఉండి విజ్ఞాన సముపార్జన చేసినట్లు తెలుస్తోంది. శ్రేణుల నేతృత్వంలో వాణిజ్యం జోరుగా సాగింది. ఖనిజ పరిశ్రమ ప్రాచుర్యం పొందింది. వస్త్ర పరిశ్రమ కళ్లు చెదిరే స్థాయిలో అభివృద్ధి చెందింది. వీరి కాలాన్ని స్వర్ణయుగంగా కీర్తించటంపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆర్థిక అసమానతలు తీవ్రం కావటం, వర్ణ వివక్ష వేయితల లతో విస్తరించటం వంటివి ప్రతికూలతలు. అయితే వాస్తు, కళా, సారస్వత రంగాల్లో సాధించిన ప్రగతి గుప్తుల కాలాన్ని స్వర్ణయుగం అని కొనియాడదగ్గ స్థాయిలో ఉంది.

## ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. దేశంలో తొలిసారిగా వెండి నాణేలను తయారుచేసిందెవరు?**

ఎ) కుషాణులు బి) వాకాటకులు

సి) గుప్తులు డి) శకులు

**2. గుప్తుల అర్థశాస్త్రంగా ప్రఖ్యాతి పొందిన గ్రంథం ఏది?**

ఎ) విశాఖ దత్తుడి దేవీ చంద్రగుప్త

బి) సోమదేవుడి కథాసరిత్సాంగరం

సి) విజ్ఞేశ్వరుడి మితాక్షర

డి) కమందకుడి నీతిసారం

**3. దేశ చరిత్రలో సతీసహగమన ఆచారంపై లభ్య మైన మొట్టమొదటి లిఖితపూర్వక శాసనం?**

ఎ) మెహ్రౌళీ స్తంభ శాసనం బి) అలహాబాద్ ప్రశస్థి

సి) భానుగుప్తుడి ఈరన్ తామ్రశాసనం

డి) జునాఘడ్ శాసనం

**4. గుప్తుల కాలంనాటి అధికార భాష?**

ఎ) పాళీ బి) సంస్కృతం

సి) అర్ధమాగధి డి) ప్రాకృతం

**5. సింహం బొమ్మ ఉన్న నాణేలను వేయించిన రాజెవరు?**

ఎ) స్కంధగుప్తుడు బి) రెండో చంద్రగుప్తుడు

సి) సముద్రగుప్తుడు డి) రామగుప్తుడు

**6. బృహత్‌కథను రచించింది ఎవరు?**

ఎ) క్షేమేంద్రుడు బి) సుబంధుడు

సి) గుణాఢ్యుడు డి) బిల్హణుడు

**7. నేరస్థుడి నుంచి నిజాలు చెప్పించేందుకు చిత్రహింసలు పెట్టేవారన్న విషయం దేనిద్వారా తెలుస్తోంది?**

ఎ) స్కంధగుప్తుడి సౌగఢ్ శాసనం

బి) హాలుడి గాథాసప్తశతి

సి) జయదేవుడి గీతగోవిందం

డి) మెహ్రౌళీ స్తంభ శాసనం

**8. గుప్తుల కాలంలో సైన్యాధ్యక్షుడిని ఏమని పిలిచేవారు?**

ఎ) మహాపీలుపతి బి) బలాధికర్నిక

సి) కరణిక డి) అవస్థిక

**9. గుప్తుల రాజశాసనాలపై తప్పనిసరిగా ఉండే గుర్తు?**

ఎ) నెమలి బి) సింహం

సి) గరుడ డి) ఏనుగు

**10. వెండి నాణేలను ఏమని వ్యవహరించేవారు?**

ఎ) రూప్యక బి) నిష్క

సి) శత డి) కౌరీ

**11. రెండో చంద్రగుప్తుడు రచించిన గ్రంథం?**

ఎ) [illegible]శగీతిక బి) గంధ మాధవ

సి) సిద్ధాంత శిరోమణి డి) కిరాతార్జునీయం

**12. నివి ధర్మ అంటే?**

ఎ) శాశ్వత భూదానం బి) తాత్కాలిక భూదానం

సి) పాలనపరమైన హక్కులు లేని భూదానం

డి) బీడు భూములను మాత్రమే దానం చేయటం

**13. వ్యాపారులపై విధించే పన్నును ఏమంటారు?**

ఎ) హిరణ్య బి) శుల్క

సి) హాలివకర డి) భోగ

**14. గుప్తుల కాలంలో మంత్రి పరిషత్తులో స్థానం లేనిది ఎవరికి?**

ఎ) మహా దండనాయక బి) మహా సంధి విగ్రహిక

సి) ప్రతిపాల డి) మహాబలాధికృత

**15. గుప్తుల కాలంలో ఏ దేశంతో భారత్‌కు వాణిజ్య సంబంధాలు లేవు?**

ఎ) రోమ్ బి) శ్రీలంక

సి) గ్రీస్ డి) చైనా

| జవాబులు | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | A | D | C | B | B | C | A | B | C | A | B | A | B | C | C |

vyoma.net